


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
13-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 215

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# కవిత వెనుక సీఎం రేవంత్!

## పార్టీకి ఫండింగ్ ఇస్తున్నది ఆయనే

### కెసిఆర్ పార్టీతో బిజెపికి పొత్తు ఉండదు

### తేల్చి చెప్పిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

కవిత పార్టీ వెనుక రేవంత్ ఉన్నారా? కాంగ్రెస్ అండతోనే కవిత పార్టీ పెట్టబోతున్నారా? హిందువులను చీల్చే ప్రయత్నం జరుగుతోందా? కులాలకుంపట్లకు రేవంత్ రెడ్డి ఆజ్యం పోస్తున్నారా? బిజెపిని అడ్డుకునే ప్రయత్నమా? పొలిటికల్ వర్గాల్లో దీనిపైనే చర్చ నడుస్తోంది. దీని వెనుక అసలు గుర్తును బయటపెట్టారు బిజెపి సీనియర్ నేత.

2లో

**ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో :**

సంచలన కామెంట్స్..

బిజెపి నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో గులాబీ పార్టీతో బిజెపి పొత్తును తేల్చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఆ రెండు పార్టీల మధ్య పొత్తు ఉండదని తేల్చి చెప్పారు. లీడర్, క్యాడర్ లేని పార్టీ బీఆర్ఎస్ అని ఆరోపించారు. కరప్షన్, అహంకారం, డ్రగ్స్ పార్టీతో మాకేంటి పొత్తు అని దుయపడ్డారు. తెలంగాణలో బిజెపిని దెబ్బ తీసేందుకు కేసిఆర్ తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఆడుతున్న కుట్రగా అభివర్ణించారు. కెసిఆర్ కు పదేళ్లు సీఎంగా అవకాశం ఇస్తే సెక్రటేరియట్ కు రాలేదు. ఇప్పుడు ప్రతిపక్షనే హోదాలో అసెంబ్లీకి రావడం లేదు అంటూ సెటైర్లు వేశారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోదు అని తేల్చి చెప్పారు. అయితే ఇంతకుముందు బీజేపీ ఎమ్మెల్యే ఒకరు పొత్తు పెట్టుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. అయితే వచ్చే ఎన్నికల్లో పొత్తుపై బీజేపీ లోనే భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఎందుకంటే



# మూగబోయిన స్వరం

### గాన కోకిల ఆశాభోంస్లే కన్నుమూత

### ఏడు దశాబ్దాల పాటు సినీ సంగీత ఒడిలో

### 12 వేలకు పైగా పాటలు పాడిన సుప్రసిద్ధ గాయని

2లో

### ప్రముఖుల సంతాపం

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**

భారత చిత్ర పరిశ్రమకు మరో షాక్. 7 దశాబ్దాల పాటు తన గానంతో ఉర్రూతలూగించిన దిగ్గజ గాయని ఆశాభోంస్లే ఆదివారం మధ్యాహ్నం కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో శనివారం ముంబైలోని బ్రీచ్ కాండి ఆసుపత్రిలో చేరిన ఆమె పరిస్థితి విషమించడంతో మరణించారు. సినీ ప్రియులను తీవ్ర విషాదంలో ముంచారు. తన పాటతో కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్నారు ఆమె. ఆమె మరణం మాత్రం భారత చిత్ర పరిశ్రమకు తీరని లోటు.



## రూ.వేల కోట్ల అవినీతిలో సీఎం కుటుంబం

### సింగరేణి కాంట్రాక్టుల్లో సెట్ విజిట్ పేరుతో దోచుకుంటున్నారు

### మంచిర్యాల జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

### సీఎం, ఆయన బావమరిదిపై సిట్ విచారణ చేయించాలని డిమాండ్

### 'క్యాతనపల్లి'లో ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని వ్యాఖ్య

మంచిర్యాల: 'కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కటే స్కీం దోచుకో దాచుకో నడుస్తోంది.. ముఖ్యమంత్రి సకుటుంబ సపరివార

# తెలంగాణలో మళ్లీ టీఆర్ఎస్!

2లో

### పునరాలోచనలో కెసిఆర్, కేటీఆర్

**భారత రాష్ట్ర సమితి పేరు మార్పుతో ఓటమి**

**తాజాగా కవిత పాత పార్టీ పునరుద్ధరణకు ప్రయత్నాలు**

**అందుకే పాత పార్టీ వైపు మొగ్గు చూపుతున్న గులాబీ పార్టీ నాయకత్వం**

**హైదరాబాద్, ప్రభాత సూర్య**

తెలంగాణ రాజకీయాల్లో కెసిఆర్ పార్టీ గుణపాఠం నేర్చుకుందా? వైఫల్యాలను గుర్తించిందా?



2లో

## శతాబ్దాలుగా ఆ జలసంధితో అనుబంధం

మేలైన గుర్రాలు, ఎండుఫలాల దిగుమతి

ఆముక్తమాల్యదలో ప్రత్యేకంగా ప్రస్తావించిన శ్రీకృష్ణదేవరాయలు

శ్రీనాథుడి హరవిలాసంలోనూ హురుమాంజి ప్రస్తావన

వందల ఏళ్లుగా ఇరాన్‌తో సాంస్కృతిక అనుబంధం



హైదరాబాద్: హోర్మూజ్ జలసంధి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచాన్ని చమురు సంక్షోభంలోకి నెట్టిన ఈ జలసంధి ఒకప్పుడు ఇదే ప్రపంచానికి నాగరికతను పరిచయం చేసింది. వ్యాపార, వాణిజ్య కుర్యకలాపాల రవాణాకు కేంద్రబిందువుగా నిలిచింది. ప్రత్యేకించి మన దక్షిణాది రాష్ట్రాలకు సాంస్కృతిక వారధిగా కొనసాగింది.

2లో

## బిజెపికి కొత్త తలనొప్పి!

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఫండ్ పక్కదారి

హై కమాండ్ సమగ్ర దర్యాప్తు

సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం

తెలంగాణ బిజెపికి కొత్త తలనొప్పులు ప్రారంభం అయ్యాయి. మున్సిపల్ ఎన్నికల నిధుల గోల్ మాల్ వ్యవహారం ఆ పార్టీని కలవరపెడుతోంది. ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర పార్టీ నుంచి భారీగా నిధులు పంపినట్లు సమాచారం. అయితే ఈ నిధులు క్షేత్రస్థాయిలో అభ్యర్థులకు చేరకుండా భారీగా మధ్యలోనే గోల్ మాల్ అయ్యా యంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

చాలామంది అభ్యర్థులకు అందాల్సిన ఆర్థిక సాయం విషయంలో కొందరు కీలక నేతలు చేతివాటం ప్రదర్శించారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పార్టీ శ్రేణుల్లో కూడా అసహనం తెప్పిస్తున్నాయి.

**అభ్యర్థులకు చేరని డబ్బు**

రెండు నెలల కిందట తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో బిజెపి అభ్యర్థులు అన్నిచోట్ల పోటీ చేశారు.

## కాళేశ్వరం పనులకు 'స్టీరింగ్ కమిటీ'

### కన్వీనర్‌గా నీటిపారుదల రంగ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా

### తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ ఆదేశం



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.



## ప్రభుత్వానికి భేషజాలు లేవు

### బయోగ్యాస్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, చిత్రంలో హరీశ్‌రావు తదితరులు

### అన్ని ప్రాంతాల అభివృద్ధే సీఎం లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు

సిద్దిపేట జిల్లాలో రూ.700 కోట్లతో



## ఓటర్ల జాబితాలో భారీ ప్రక్షాళన

**ఏకంగా 5.18 కోట్ల ఓట్ల తొలగింపు**

# మూగబోయిన స్వరం

(మొదటి పేజీ తరువాయి)

**సంగీత కుటుంబం నుంచి వచ్చి..**

భారతదేశం గర్వించదగ్గ మంగేష్కర్ వంశంలో జన్మించారు ఆశాభోంస్లే. 1933లో సంగీత కుటుంబంగా పేరుగాంచిన మంగేష్కర్ వంశంలో పుట్టిన ఆమె తన 9వ ఏట నుంచి గాయనిగా కెరీర్ ప్రారంభించారు. తన సోదరి, దివంగత లతా మంగేష్కర్ తో కలిసి భారతీయ సినీ సంగీతాన్ని ఆమె ఏలారు. 1943లో తన మొదటి పాటను పాడారు. ఇప్పటివరకు దాదాపు 12 వేలకు పైగా పాటలతో గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డును సొంతం చేసుకున్నారు. ఆమె పాట ప్రయాణం కేవలం ఒక తరానికి మాత్రమే పరిమితం కాలేదు. 1950లో నాటి క్లాసికల్ మెలోడీ ల నుంచి 70లో నాటి వెస్ట్రన్ పాప్, క్యాబరే పాటల వరకు.. ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా ఉమ్రావు జాన్ చిత్రంలో గజల్స్ ఆమెలోని మరో కోణాన్ని ఆవిష్కరించాయి. ఏడుసార్లు ఫిలింఫేర్ అవార్డులు,



రెండుసార్లు జాతీయ పురస్కారాలు అందుకున్నారు ఆమె. భారత ప్రభుత్వం పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులతో గౌరవించింది.

**ఎన్నో కష్టాలను అధిగమించి..**

ప్రముఖ సంగీత కుటుంబం నుంచి వచ్చిన ఆమె జీవితం మాత్రం పూల పాన్పు కాదు. తన 16వ ఏటా కుటుంబ సభ్యులను ఎదిరించి గణపత్రావు బోంస్లేను వివాహం చేసుకున్నారు ఆమె. అటు తరువాత ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్డీ బర్మన్ తో సాగిన ఆమె సంగీత ప్రపంచం ఒక అద్భుత ఘట్టం. అటువంటి గాయని అకాల మరణాన్ని సినీ సంగీత ప్రియులు తట్టుకోలేకపోతున్నారు. ఆమె గళం మూగబోయినా.. ఆమె పాడిన వేలాది పాటలు తరతరాల వరకు సంగీత ప్రియుల హృదయాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. రేపు ముంబైలో ఆమె అంత్యక్రియలు జరగనున్నాయి. ఆమె మృతి పట్ల సినీ రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# కవిత వెనుక సీఎం రేవంత్!

గులాబీ పార్టీకి క్షేత్రస్థాయిలో బలం ఉంది. ఆ బలాన్ని ఉపయోగించుకొని అధికారంలోకి వస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్న వారు ఉన్నారు.

**హిందూ మత ఓట్లు చీల్చేందుకు..**

మరోవైపు ధర్మపురి అరవింద్ కవిత వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని సంచలన ఆరోపణలు చేశారు. కవిత పార్టీకి రేవంత్ ఫండింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. కులాల వారీగా హిందువులను విడదీసేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ దొంగ పొత్తులతో బిజెపిని దెబ్బతీయడానికి ప్రణాళికలు వేస్తున్నాయని ఆరోపించారు. ఇంతవరకు కేటీఆర్ ను రేవంత్ రెడ్డి ఎందుకు అరెస్టు చేయించడం లేదని నిలదీశారు. త్వరలో బిఆర్ఎస్ నుంచి బిజెపిలోకి భారీగా వలసలు ఉండబోతున్నాయని జోస్యం చెప్పారు ధర్మపురి అరవింద్.

**బిజెపిలో గ్రూపులు లేవు...**

మరోవైపు బిజెపిలో గ్రూపులు లేవని.. ఉన్నవి చిన్న చిన్న సమస్యలు మాత్రమేనని తేల్చి చెప్పారు ధర్మపురి అరవింద్. రాకేష్ రెడ్డితో తనకు ఎటువంటి విభేదాలు లేవని తేల్చి చెప్పారు. బిజెపిలో ఆకాశరామన్న ఉత్తరాలపై కూడా స్పందించారు. తాను ఎలాంటి చిట్ చాట్ చేయనని.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేయనని చెప్పుకొచ్చారు. పార్టీ హై కమాండ్ కు ఎటువంటి లేఖలు రాయలేదన్నారు. ఫిర్యాదులు సైతం చేయలేదని స్పష్టం చేశారు. మొత్తానికైతే బీజేపీ ఎటువంటి పొత్తులు పెట్టుకోదని.. సొంతంగానే అధికారంలోకి వచ్చే ప్రయత్నాలు చేస్తోందని చెప్పుకొచ్చారు అరవింద్.

# తెలంగాణలో మళ్లీ టీఆర్ఎస్!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో కెసిఆర్ పార్టీ గుణపాఠం నేర్చుకుందా? వైఫల్యాలను గుర్తించిందా? వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తుందా? ఉద్యమ తెలంగాణ నాటి పరిస్థితులను మళ్లీ తేవాలని భావిస్తోందా? ముఖ్యంగా ప్రత్యేక రాష్ట్ర సెంటిమెంటును మళ్లీ తెరపైకి తేనుందా?? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈరోజు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా సమావేశం అందుకు బలం చేకూరుస్తోంది. చాలా రకాల వైఫల్యాలను, పార్టీ బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలను కేటీఆర్ వివరించే ప్రయత్నం చేశారు. అవే తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో సరికొత్త చర్చకు దారితీస్తున్నాయి.

**టిడిపిని విభేదించి టిఆర్ఎస్**

తెలుగుదేశం పార్టీని విభేదించి ప్రత్యేక రాష్ట్రం దిశగా అడుగులు వేశారు కేసీఆర్. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారు. తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఆకాంక్షించే వారిని ఆకర్షించగలిగారు. అలా ప్రత్యేక ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారు కెసిఆర్. 2001 నుంచి 2014 వరకు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ పార్టీగా తెలంగాణ రాష్ట్ర సమితిని తీర్చిదిద్దగలిగారు కేసీఆర్. ఈ క్రమంలో ఆయనకు అనేక రకాల ఇబ్బందులు ఎదురయ్యాయి. ఒకానొక దశలో తన పార్టీని కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసింది. కానీ అప్పటి పరిస్థితులు కెసిఆర్ పార్టీకి కలిసి వచ్చేలా చేశాయి. అలా 2014లో ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీగా టిఆర్ఎస్ను గుర్తించారు తెలంగాణ ప్రజలు. అందుకే రెండుసార్లు ఆ పార్టీకి అధికారాన్ని ఇచ్చారు. ఎప్పుడైతే తన తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా తీర్చిదిద్దే క్రమంలో భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చారో అప్పటినుంచి కెసిఆర్ కు కష్టాలు మొదలయ్యాయి.

**జాతీయ రాజకీయాల కోసం భారత రాష్ట్ర సమితి..**

జాతీయ రాజకీయాలను శాసించాలని భావించారు కేసీఆర్. అందుకే తన తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపిని వ్యతిరేకించారు. అయితే ఆ మరుక్షణం తెలంగాణ సమాజం కూడా ఉద్యమ టిఆర్ఎస్ను మరిచిపోయింది. తెలంగాణ తెచ్చిన కెసిఆర్ పార్టీని మరిచిపోయింది. ఉద్యమ తెలంగాణ గా ఉన్నంతవరకు టిఆర్ఎస్ను తెలంగాణ ప్రజలు ఎంతగానో ఆదరించారు. ఎప్పుడైతే భారత రాష్ట్ర సమితితో జాతీయ రాజకీయాలను శాసించాలన్న కెసిఆర్ ఆలోచనను వ్యతిరేకించారు. అయితే తాజాగా తన తండ్రి పార్టీతో విభేదించిన కవిత టిఆర్ఎస్ ను పునరుద్ధరించాలని భావించినట్లు వార్తలు వచ్చాయి. కానీ ఆమె మాత్రం తెలంగాణ ప్రజా జాగృతి వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో కేటీఆర్ ఈరోజు మీడియా ముందుకు వచ్చి మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిని పునరుద్ధరిస్తామని సంకేతాలు ఇచ్చారు. ఈ విషయంలో కెసిఆర్ అనుమతి తీసుకుని అడుగులు వేస్తామని చెప్పారు. ఈ పరిస్థితులు చూస్తుంటే మాత్రం మరోసారి టిఆర్ఎస్ తెరపైకి రావడం ఖాయం అని తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో...

# ఓటర్ల జాబితాలో భారీ ప్రక్షాళన

**ఏకంగా 5.18 కోట్ల ఓట్ల తొలగింపు**

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వే రెండో దశలో భాగంగా 9 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఓట్ల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం విజయవంతంగా ప్రక్షాళన చేసింది. పారదర్శకమైన ఎన్నికలే లక్ష్యంగా నకిలీ, బోగస్ ఓట్లకు చెక్ పెడుతూ ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసింది. ఈ భారీ ప్రక్షాళనలో దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నకిలీ, బోగస్, చనిపోయిన ఓటర్ల పేర్లు ఇలా మొత్తంగా 5.18 కోట్ల పేర్లను జాబితా నుంచి అధికారులు తొలగించారు. ఈ సవరణల అనంతరం ఆయా రాష్ట్రాల్లోని మొత్తం ఓటర్ల సంఖ్య 45.81 కోట్లకు చేరుకుంది. గతంతో పోలిస్తే 10.2 శాతం మేర ఓటర్ల సంఖ్య తగ్గడం గమనార్హం. మొత్తంగా 66,88,636 పేర్లు ఓటర్ల జాబితా నుంచి తీసేశారు. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 25.47 లక్షల ఓట్లకు కోత పడగా.. ఆ తర్వాతి స్థానంలో పశ్చిమ బెంగాల్‌లో 24.16 లక్షల పేర్లను అధికారులు తొలగించారు. శుక్రవారం యూపీ తుది ఓటర్ల జాబితా విడుదల కావడంతో రెండో దశ ప్రక్షాళన ప్రక్రియ అధికారికంగా ముగిసినట్లయింది. ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ రెండో దశ ఎస్ఐఆర్ ప్రక్రియను యూపీ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కేరళ, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్ కేంద్రపాలిత ప్రాంతాల్లో విజయవంతంగా పూర్తి చేశారు.

# ప్రభుత్వానికి భేషజాలు లేవు

సిద్దిపేట: 'రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవు. ఎక్కడ అనువైన ప్రాంతాలుంటే అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని ప్రాంతాల అభివృద్ధే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం'అని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సిద్దిపేట జిల్లా నర్మేటలో రూ.700 కోట్లతో జూనో జౌల్ బయో ఫ్యూయల్స్‌కు చెందిన బయో గ్యాస్ ప్లాంట్లకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలంటే పరిశ్రమలు రావాలన్నారు. 65 శాతం ఇంధనాన్ని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుండటంతో యుద్ధ సమయాల్లో కొరతతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. జూనో జౌల్ బయో గ్యాస్ ప్లాంట్ కాలుష్యంలేని ఫ్యాక్టరీ అని అన్నారు. లోక్‌సభ సభ్యుడు ప్రేమ్‌చంద్రన్ మాట్లాడుతూ.. 2018 నుంచి కేంద్రం చాలా పథకాలను అమలు చేస్తోందని, ఇతర దేశాల నుంచి గ్యాస్‌ను దిగుమతి చేసుకుంటున్నామని వివరించారు.

# శతాబ్దాలుగా ఆ జలసంధితో అనుబంధం

కాకతీయులు, రాయల కాలంలో విశేష ప్రాచుర్యంలో ఉంది. వందల ఏళ్ల క్రితమే ఈ జలసంధికి తెలుగుసాహిత్యంలో సముచితమైన స్థానం లభించింది. శ్రీకృష్ణదేవరాయలు, శ్రీనాథ కవిసార్వభౌముడు తమ సాహిత్యంలో ఈ జలసంధిని 'హుురుమాంజి'గా అభివర్ణించారు. హుురుమాంజి ఝులుసంధి నుంచే అనేక రకాల వ్యాపారాలు కొనసాగినట్లు శ్రీనాథుడు 'హరవిలాసం'లో ప్రస్తావించారు. తిప్పయ్యశెట్టి అనే వ్యాపారి హురుమాంజి నుంచి అనేక రకాల విలువైన వస్తువులను తెచ్చి విక్రయించేవాడని ప్రస్తావించాడు. ఖర్జూర, బాదం, వాల్‌నట్స్ వంటి ఎండుఫలాలు అక్కడినుంచి దిగుమతి అయ్యేవని ఆ గ్రంథంలో పేర్కొన్నారు. మరోవైపు మేలైన గుర్రాలు 'హురుమాంజి' నుంచి తెప్పించినట్లు శ్రీకృష్ణదేవరాయులు తన 'ఆముక్తమాల్యద'లో చెప్పారు. 'విజయనగర సామ్రాజ్యానికి సైనిక శక్తి చాలా ముఖ్యం, అందులోనూ గుర్రపు దళం ఎంతో కీలకం. అరేబియా, పర్షియా దేశాల్లోని 'హురుమాజి' రేవు నుంచి వచ్చే ఉత్తమ జాతి గుర్రాలను వెనుకాడకుండా ఎక్కువ ధర ఇచ్చి అయినా సరే కొనుగోలు చేయాలి' అని ఆముక్తమాల్యదలో ప్రస్తావించారు. ఆ హురుమాంజియే ఇప్పటి హార్మూజ్ జలసంధి అని చరిత్రకారులు పేర్కొంటున్నారు.

# బిజెపికి కొత్త తలనొప్పి!

(మొదటి పేజీ తరువాయి)

కానీ వారికి హై కమాండ్ నుంచి పంపిన నిధులు సరిగ్గా అందలేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై హై కమాండ్ కు సైతం ఫిర్యాదులు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఆర్థిక లావాదేవీల్లో జరిగిన పొరపాట్లు, నిధుల వినియోగం పై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించడానికి హైకమాండ్ ఒక ప్రత్యేక దూతను హైదరాబాద్ పంపించినట్లు తెలుస్తోంది. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కీలక నేతలతో సమావేశమైన సదరు నేత నియోజకవర్గాల వారీగా అందిన నిధులు, ఖర్చు చేసిన వివరాలపై ఆరాధిస్తున్నట్లు సమాచారం. లెక్కల్లో తేడాలు వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హై కమాండ్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

**విభేదాలకు తోడు..**

ప్రస్తుతం బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉంది. తన వెనుక గొయ్యి తవ్వుతున్నారు అంటూ ఆ మధ్యన ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపించిన సంగతి తెలిసిందే. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సొంత పార్టీ వారే ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆయనకు కేంద్ర మంత్రి బండి సంజయ్ తో పడటం లేదు. మరోవైపు గ్రేటర్ ఎన్నికల్లో ఎంపీలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని ఈటెల రాజేందర్ కోరుతున్నారు. బిజెపిలో జరుగుతున్న పరిణామాలను హైకమాండ్ నిశితంగా పరిశీలిస్తోంది. మొన్న ఆ మధ్యన ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా ఎంపీలను పిలిచి మాట్లాడారు కూడా. అయినా సరే బిజెపి నేతల వైఖరిలో మార్పు రావడం లేదు. ఇప్పుడు కొత్తగా ఈ నిధుల గోల్ మాల్ వ్యవహారం పార్టీలో హీట్ పెంచుతోంది.

**కొట్టి పారేస్తున్న నేతలు..**

మరోవైపు ఈ నిధుల దుర్వినియోగానికి సంబంధించిన వార్త ఒట్టిదేనని పార్టీ కీలక నేతలు తేల్చి చెబుతున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నారు. పార్టీని దెబ్బతీసేందుకు ప్రత్యర్థులు చేస్తున్న కుట్రగా అభివర్ణిస్తున్నారు. ప్రతి పైసాకు లెక్క ఉందని వారు వాదిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం మున్సిపల్ ఎన్నికల్లో డబ్బుల వినియోగంపై ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై స్పష్టతనివ్వాల్సిన అవసరం నాయకత్వంపై ఉంది.

# కాళేశ్వరం పనులకు 'స్టీరింగ్ కమిటీ'

పునరుద్ధరణ పనులను వేగవంతం చేసేందుకు నీటిపారుదల రంగ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ కమిటీ వారానికి రెండుసార్లు సమావేశమై ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షిస్తుందన్నారు. అవసరమైతే తాను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమావేశాల్లో పాల్గొని పురోగతిని సమీక్షిస్తానని ఉత్తమ్ వెల్లడించారు. ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని కూడా నియమిస్తామన్నారు. పునరుద్ధరణ పనులను వేగవంతం చేసేందుకు సంబంధిత అధికారులతో ఆదివారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్ ప్రత్యేకంగా సమీక్షించారు. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ.శ్రీధర్, నీటిపారుదల శాఖా సలహాదారుడు ఆదిత్యదాస్‌నాథ్, జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్, టన్నెల్ నిపుణుడు పరీక్షిత్ మెహ్రా, ఈఎన్సీలు రమేశ్‌బాబు, శ్రీనివాస్, సీడబ్ల్యూపీఆర్ఎస్ అదనపు సంచాలకులు సెల్వబాలన్ తదితరులు పాల్గొన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ), విజిలెన్స్ కమిషన్ వంటి చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బరాజ్‌ల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించినట్టు మంత్రి తెలిపారు. ఈ మూడు నిర్మాణాల్లో సమస్యలు ఒకే విధంగా ఉన్నాయన్నారు. కేఎల్ఐఎస్ మరమ్మతుల పూర్తి ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను కీలకంగా పరిగణించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నిర్దేశిత గడువులోనే అన్నారం, సుందిళ్ల పనులు పూర్తవుతాయని, అదే సమయంలో మేడిగడ్డలో కొంత భాగాన్నీ పూర్తి చేయగలమనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కొత్త డిజైన్లకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే డిజైన్ కన్సల్టెంట్‌గా ఏఎఫ్‌ఆర్‌వై ఇండియాను ఎంపిక చేసి, ఐఐటీ ముంబైతో సంయుక్తంగా పనిచేయాలని నిర్ణయించిందన్నారు. డిజైన్ బృందం రాత్రింబవళ్లు పనిచేసి వారం రోజుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పరీక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపులో ఉండాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కన్సల్టెంట్లకు సూచించారు. డిజైన్ ప్రక్రియకు సంబంధించిన భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయనాలు సమగ్రంగా నిర్వహిస్తారన్నారు. అవసరమైన అన్ని పరీక్షలు, డేటా అత్యవసర ప్రాధాన్యంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పుణెలోని కేంద్ర జల మరియు విద్యుత్ పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్) పరీక్షలు, అధ్యయనాల బాధ్యత చూస్తుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాళేశ్వరం బరాజ్‌ల పునరుద్ధరణ పనులను అత్యున్నత ప్రాధాన్యంగా పరిగణించాలన్నారు.

# రూ.వేల కోట్ల అవినీతిలో సీఎం కుటుంబం

సమేతంగా దోచుకుంటున్నారు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మంచిర్యాల పార్టీ కార్యాలయంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరై మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్టుల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా సైట్ విజిట్ నిబంధన తెచ్చి, వారికి అనుకూలంగా కాంట్రాక్టర్లు లొంగకపోతే సర్టిఫికెట్ ఇవ్వమని బెదిరిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది సృజన్‌రెడ్డి రూ.వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. 30 నెలలైనా ఆరు గ్యారంటీలను అమలు చేయని ఈ సీఎంను ఏమనాలన్నారు. రైతుబంధుకు రాం రాం, దళితబంధుకు జై భీం చేశారని దుయ్యబట్టారు. మంచిర్యాలలో ప్రభుత్వ భూమిలో ఇల్లు ఉందని బీఆర్ఎస్ మద్దతుదారుడి ఇల్లు కూలగొట్టారన్నారు. దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన బావమరిదిపై ఓ సిట్ వేసి విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డుకు వేలాది మంది ఎదురుచూస్తున్నారన్నారని, ఏర్పాటు చేయకపోతే సింగరేణి భవన్‌ను ముట్టడించి, బొగ్గు బాయిల్లో అగ్గి పుట్టిస్తామని హెచ్చరించారు. కోల్‌బెల్ట్‌లో మా ఎమ్మెల్యేలను ఓడించి ఇప్పుడు సేవ్ సింగరేణిని అని మమ్మల్ని అడిగితే మేం ఏం చేయాలని ప్రశ్నించారు. కత్తి వారి చేతిలో పెట్టి, యుద్ధం మమ్మల్ని చేయమంటే ఎలా అన్నారు. అందరం కలిసి పోరాటం చేద్దామని, స్థానిక ఎమ్మెల్యేల్ని నిలదీద్దామని చెప్పారు. సింగరేణి, జిల్లా పరిషత్, సహకార ఇతరత్రా ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామ రక్ష అని.. 2028లో మళ్లీ ఆయన సీఎం కావాలన్నారు. కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేస్తామని చెబుతున్న సీఎంకు కోటి కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో తెలుసా అని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు కలిసిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. సింగరేణిలో ఎంత అవినీతి జరుగుతున్నా, కేంద్రం గమ్మున ఉంటుందని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తు, ముఖ్యమంత్రి బావమరిదికి కేంద్ర ప్రభుత్వ పథకం 'అమృత్'లో రూ.వందల కోట్ల కాంట్రాక్టులు వస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ ఎంపీలకు తెలంగాణలో కాంట్రాక్టులు ఇస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో సింగరేణి లాభాలు, బోనస్, వాటాలు, వారసత్వ ఉద్యోగాలు, పదేళ్లు తెలంగాణను నడిపింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.

# ఈనెల 14న జరిగే జిల్లా రైతు సంఘం మహాసభ జయప్రదం చేయండి...

## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ ఏప్రిల్ 12:-( ప్రభాత సూర్య ) :** ఈనెల 14న నల్లగొండ పట్టణంలో జరిగే 24వ తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా రైతాంగ సమస్యలపై తమ సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని రాబోయే కాలంలో రైతు ఉద్యమ కార్యాచరణ రూపొందించుటకు మహాసభలు తీర్మానించనున్నయన్నారు. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించి రైతు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర, కనీస మద్దతు ధర కావాలని తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు, పురుగుమందులు, కాంప్లెక్స్ ఎరువులు, యూరియా సబ్సిడీపై ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రైతుకు మేలు చేయకపోగా కీడు చేస్తున్నాయని వారు తెలిపారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అమెరికా ఒత్తిడులకు తలోగ్గి వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నాయని వారు విమర్శించారు. ఈ ఒప్పందాల వల్ల పత్తి మొక్కజొన్న సోయాబీన్స్ గోధుమ మొదలగు పంటలను జీరో టాక్స్ తో అమెరికా నుండి దిగుమతి చేసుకుంటుందని అన్నారు. దీని ఫలితంగా దేశ పంటలకు ఆదరణ తగ్గి రైతు దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాలు 2 లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయకుండా రైతులకు మోసం చేస్తుందన్నారు నల్లగొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్ఎల్బీసీ సొరంగానికి, నక్కలగండి, డిండి ప్రాజెక్టులకు సాగర్ ఎడమ కాలువ ఆధునిక పనులకు, వరద కాలువకు తగిన నిధులు కేటాయింపులు జరగడం లేదని నిధులు కేటాయించాలని మహాసభలు తీర్మానించనున్నట్లు తెలిపారు. మూసి ప్రాజెక్ట్ మరమ్మతులకు కాలువ లైనింగ్ పనుల కు పెండింగ్ ప్రాజెక్ట్ అన్నింటికీ నిధులు విడుదల చేయాలని రైతులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహాసభలలో తీర్మానించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు మంగారెడ్డి గోవింద్రెడ్డి సిఐటియు నాయకులు మల్లు గౌతంరెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## విద్యుత్ ఆర్టిజన్ , పీస్ రేట్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన సంఘాలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 12:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల నిరవధిక సమ్మె ఆదివారం ఐదవ రోజు టివిఎఇ జేఏసీ ఆధ్వర్యంలో సిబ్బంది విధులు బహిష్కరించి విద్యుత్తు డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్. జగదీష్చంద్ర డివిజన్ కార్యదర్శి పులి కృష్ణమూర్తి, జనవిజ్ఞాన వేదిక, సీఐటీయు నాయకులు రమణారెడ్డి, పి. సత్యనారాయణరావులు మాట్లాడుతూ నిరంతరం కష్టించి పని చేసే ఆర్టీజన్ కార్మికులను విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని, ఎపిఎస్ఇబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని సంస్థలో విలీనం చేయాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, హాలియా సబ్ డివిజన్ నాయకులు బైరం అశోక్, వల్లంపట్ల మధు, గాలీబ్ సాబ్, ఆనంద్ , లలిత, సరిత పాల్గొన్నారు.

# మట్టి కుండల ప్రత్యేకత..

## కుండలో చల్లదనం ఒక మధురమైన ఎండాకాలపు జ్ఞాపకం..



**ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాత సూర్య:** ఎండాకాలం అనగానే మనకు గుర్తొచ్చేవి మామిడి పండ్లు, సెలవులు, చల్లని కుండ నీళ్లు, మరియు మండుటెండలు. ఈ సీజన్ కోసం ఓ చిన్న ప్రత్యేక కథ... కుండలో చల్లదనం ఒక మధురమైన ఎండాకాలపు జ్ఞాపకం. వేసవి సెలవులు వచ్చాయంటే చాలు పల్లెటూర్లో ఉండే అమ్మమ్మ వారింటికి వెళ్లడం అదో సరదా. ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నం అయితే బయటకు అడుగుపెట్టడమే కష్టం. అమ్మమ్మ ఇంటి ఆవరణలో ఒక పెద్ద మామిడి చెట్టు ఉండేది. ఆ చెట్టు నీడలో కూర్చుంటే ఎంత హాయిగా ఉంటుందో! అమ్మమ్మ చెట్టు నీడలో.. ఇంటి బయట వరండాలో తాజా కుండలు పెట్టి వాటిలో నీళ్లు పోసి ఉంచేది. ఒకరోజు మధ్యాహ్నం మా ఊరి చివరలో ఉండే రాము అనె అబ్బాయి దాహంతో అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. “అమ్మమ్మ చాలా దహంగా ఉంది నీళ్లు ఇస్తారా?” అని అడిగాడు. అమ్మమ్మ చిరునవ్వుతో కుండలో నీళ్లు ఉన్నాయి తాగు అని చెప్పింది. రాము కుండల నీళ్లు తాగి అబ్బా ఎంత చల్లగా ఉన్నాయో! మా ఇంట్లో ఫ్రిజ్ లో నీళ్ల కంటే ఇవే బాగున్నాయని సంతోషంగా అన్నాడు. అమ్మమ్మ నవ్వుతూ అవును బాబు ఈ మట్టి కుండ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, మట్టి నీటిని చల్ల పరచడమే కాకుండా మనకు కావాల్సిన పోషకాలను ఇస్తుందని చెప్పారు. ఎండాకాలంలో ఫ్రిజ్ నీళ్ల కంటే కుండ నీళ్లు ఆరోగ్యానికి చాలా మంచిదని, ఇది ప్రకృతి మనకు ఇచ్చిన చల్లటి బహుమతి అని చెప్పారు. అప్పుడు రాముకి అర్థమైంది ఎండాకాలంలో ప్రకృతితో కలిసి జీవించడంలోనె నిజమైన ఆనందం ఉందని అనుకున్నాడు. ఎండాకాలం లో మండుటెండల నుండి ఉపశమనం పొందటానికి మన సాంప్రదాయ పద్ధతులైన కుండ నీళ్లు, మామిడి పండ్లు, మరియు పండ్ల రసాలు తాగటం చాలా మంచిది. ఈ ఎండాకాలంలో మీరు కూడా చల్లని కుండ నీటితో హాయిగా ఆస్వాదించండి.

**ఇండిపెండెంట్ రిపోర్టర్ గుండు మధుసూదన్..**

## ఇంటర్ ఫలితాల్లో ప్రగతి కళాశాల ప్రభంజనం

**నల్గొండ ప్రభాత సూర్య :** ఆదివారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో నల్గొండ పట్టణానికి చెందిన ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి పట్టణ కీర్తిని చాటి చెప్పారు. ముఖ్యంగా ఎంపీసీ విభాగంలో విద్యార్థినులు పోటాపోటీగా ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను పి చన్విత 994, ఎం శ్రీవల్లి 994, ఎన్ శ్రీ సాయి తులసి 993, ఎం శృతి 993, ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను సిహెచ్ హరీష్ ఆ 468, ఎం చరణ్ 468, ఆర్ శృతి 468, బైపీసీ విభాగంలో జి సుదీప్తి 437 సాధించి తమ సత్తా చాటారు. మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచారు.?విద్యార్థినుల అద్భుత విజయం పట్ల తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చేస్తున్నారు. కఠిన శ్రమ, క్రమశిక్షణతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించిన అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల చైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు నరేందర్ బాబు, శశిధర్ రావు, చంద శ్రీనివాస్, పైల రమేష్ రెడ్డి లు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు శుభాకాంక్షలు తెలిపారు.



## ఇంటర్ ఫలితాల్లో గౌతమి కళాశాల ప్రభంజనం

**నల్గొండ ప్రభాత సూర్య :** ఆదివారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో నల్గొండ పట్టణానికి చెందిన గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి పట్టణ కీర్తిని చాటి చెప్పారు. ?ముఖ్యంగా ఎంపీసీ విభాగంలో విద్యార్థినులు పోటాపోటీగా ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు జై అనూష 992, శ్రీ చరణ్ 992, తేజస్విని 991, ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను కే సుదీక్ష 468, కే హాసిని 468, బుర్రి కావేరి 468, బైపీసీ ప్రథమ సంవత్సర విభాగంలో జ్యోతిక 438, రేష్మ దేవి 437, బైపీసీ ద్వితీయ సంవత్సరంలో వి ప్రణవిక 993, స్వాత్విక 992 సాధించి తమ సత్తా చాటారు. మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచారు.?విద్యార్థినుల అద్భుత విజయం పట్ల తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చేస్తున్నారు. కఠిన శ్రమ, క్రమశిక్షణతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించిన అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. గౌతమ్ విద్యాసంస్థ డైరెక్టర్లు కాసర్ల వెంకటరెడ్డి, చల్ల వెంకటరమణ, కొమ్మిడి రఘుపాల్ రెడ్డి, పుట్ట వెంకటరమణ రెడ్డి లు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు శుభాకాంక్షలు తెలిపారు.




## ఇంటర్ ఫలితాలలో విఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ..






ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీ లో వి ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక వి. ఆర్. కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులను కైవసం చేసుకుని ఆలేరు ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలిపారని కళాశాల ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా మార్కులు సాధించిన వారిలో సెకండ్ ఇయర్ ఎంపీసీ లో బైరి అక్షిత 991/1000, బిరుదు శృతి 988 /100, బైపీసీలో పర్రె ప్రణిత 984 /1000, కోయిలకారి మేఘన 979 / 1000, సిఈసి లో 959 /1000, మార్కులు సాధించారు. అలాగే ఫస్ట్ ఇయర్ లో ఎంపీసీ లో చిట్టోజు సాయి ప్రసన్న 463 /470,జూవేరియా 461 / 470, బైపీసీ లో సఫూరా ఫిర్దోస్ 431/440,నరెడ్డి స్పందన 430 / 440,సిఈసి లో నాజియా జబీన్ 479 / 500,ఎండి అంజర్ 442 / 500 మార్కులు సాధించారు.రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను మేమేంటోస్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప, వైస్ ప్రిన్సిపాల్ ఉప్పలి రాజు, అధ్యాపకులు పరుశరాములు, మానస, మధు సుధన్, వీరాచారీ, కమలాకర్, సునంద, కృష్ణ, ఉప్పా చారి, రమేష్, ఇందిర, లావణ్య, నమీరా, సుభాష్,వంశీ, సింధు,నర్మదా తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలి..

**ఆలేరు ప్రెస్ క్లబ్ డిమాండ్**



**ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాత సూర్య :** జర్నలిస్టులశీదరికీ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులను అందించాలని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహ మ్మద్ కుర్షిద్ పాషా డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరులో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్న, పెద్ద పత్రికలు అని చూడకుండా, జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులను ప్రభుత్వం అందించేలా దృష్టి సారించాలని కోరారు. హెల్త్ కార్డులను అందింపజేసి,మెరుగైన వైద్య సేవలను కల్పించాలన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రతిష్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కోరుటూరు ఉపేందర్, సీనియర్ జర్నలిస్టులు ఎర్ర జాన్సన్, తోట మల్లయ్య,కుళ్ళ సిద్దులు, గుండు మహేందర్, ఎ లగల కుమారస్వామి, దూడల సాగర్ వంగరి శివకుమార్,సిరిగిరి స్వామి సీస సాయిరాం, సందేన శంకర్ గుండు మధు,మంచన మల్లేశం బోడ నరేష్ ,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో నారాయణ జూనియర్ కళాశాల ఘన విజయం.

**నల్గొండ ప్రభాత సూర్య :** ఆదివారం విడుదలైన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో, నల్గొండలోని నారాయణ జూనియర్ కళాశాల రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలతో విజయ పతాకాన్ని ఎగురవేసింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు- సాధించిన మా విద్యార్థులు. ప్రథమ సంవత్సర ఎంపీసీ బి. సింధు 468/470 , వి. శ్రీ వర్షిత 468/470 , వి. దేవి శ్రీ 467/470, జి. వాగ్దేవి 467/470, జె. తరుణి, ఆర్. మేఘన 466/470, పి. రుతిక్ 466/470, షోయబ్ 466/470. ప్రథమ సంవత్సర బైపిసి సిహెచ్. మీనాక్షి 436/440, ఎండి.నుజాహత్ 435/440.అలాగే, మొదటి సంవత్సరంలో 50 మంది 400 కంటే ఎక్కువ స్కోర్ సాధించారు.ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన మా విద్యార్థులు. ద్వితీయ సంవత్సర ఎంపీసీ ఎ. సింధు 996/1000 రాష్ట్ర ప్రథమం, ఎ. శ్రీవల్లి 991/1000 ద్వితీయ సంవత్సర బైపిసి పూజిత 992/1000.అలాగే, రెండవ సంవత్సరంలో 20 మంది 980 మార్కులకు పైగా సాధించారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించి, అభినందించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు, డీన్, ఏజీఎం, ప్రిన్సిపాల్, ఏఓ, వైస్ ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గీతాంజలి జూనియర్ కళాశాల ఘన విజయం.




**నల్గొండ ప్రభాత సూర్య :** ఆదివారం విడుదలైన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో, నల్గొండలోని గీతాంజలి జూనియర్ కళాశాల రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలతో విజయ పతాకాన్ని ఎగురవేసింది.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు- సాధించిన మా విద్యార్థులు. ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగం 470 మార్కుల గాను సందీప్ రెడ్డి 466, షేక్ సానియా466, తులసి 466, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన మా విద్యార్థులు. ద్వితీయ సంవత్సర ఎంపీసీ విభాగంలో1000 మార్కుల గాను అర్చిత 994, శ్వేత 993, శ్రీవిద్య 992, ఉమారాణి 992, సాయిమాధురి 991, అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించి, అభినందించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థులు ప్రభంజనం

**నల్గొండ ప్రభాత సూర్య :** బైపీసీ విభాగము లో 995,994 ఎంపీసీ విభాగం లో 992 ,991 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎస్ఆర్ నల్లగొండ పీజేసీ బ్రాంచ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించారు. ఎంపీసి ఫస్ట్ ఇయర్ లో జీలకుంట్ల నమిక ఆకవరం శివాని విద్యార్థినులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర ర్యాంకు సాధించారు. అదే విధంగా కొలగట్ల నవనీత 466, శీలం నిశాంత్ 465, శ్రీ చరణ్ 465, కొప్పు కృత్య 465, జోగు మధు కిషోర్ 465 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. అదే విధంగా బైపిసి ప్రథమ సంవత్సరంలో పసుపులేటి కిర్తన 440 మార్కులకి గాను 437 మార్కులు సాధించి స్టేట్ అత్యుత్తమ ర్యాంకు సాధించింది. అదే విధంగా కన్నెకంటి శ్రీనిధి 436, వేముల వికాస్ క 434, మేక సౌమ్య 432 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను నర్సింగ్ సాయి కిరణ్ 995 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు సాధించారు. అలకుంట్ల అనూష క 994, ఎంపీసీ విభాగంలో ఎర్ర మాద జ్ఞానేశ్వర్ 992 మార్కులు సాధించాడు. వీరమళ్ళ రమ్య 991, కాసర్ల శ్వేత 990, గంధమల్ల విష్ణు వర్ధన్ 988, పువటి సాయి ప్రతాప్ 987 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఏనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి సీఈఓ సురేందర్ రెడ్డి, ఎకడమిక్ డీన్ భరత్ రెడ్డి నల్లగొండ జోనల్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ మనోజ్ రెడ్డి అధ్యాపకులు అభినందించారు.



# ఇవి ఎలక్ట్రికల్ వెహికిల్ షోరూం ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల...





ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాత సూర్య: ఆలేరు పట్టణంలోని మంతపురం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వినాయక ఎంటర్ ప్రైజెస్ జుఎ ఎలక్ట్రికల్ వెహికిల్ షోరూమ్ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెట్రోల్ ధరల పెరుగుదల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారుతున్నాయని, తక్కువ ఖర్చుతో పాటు పర్యావరణాన్ని కాపాడే మార్గంగా జుఎ వాహనాలు నిలుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీకి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.అలాగే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఇలాంటి వ్యాపార సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని చెప్పారు. షోరూమ్ శయాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా స్కీమ్ను ఎమ్మెల్యే ప్రారంభించి, వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తున్నందుకు యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, మార్కెట్ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, మండల అధ్యక్షుడు కొండరాజు వేంకటేశ్వర రాజు, కౌన్సిలర్ జూకంటి సంపత్, పస్తం ఆంజనేయులు, ప్రొపటర్ జి.బాలరాజు గౌడ్,జి.యాదగిరి గౌడ్. కాంగ్రెస్ నాయకులు కట్టేగొమ్ముల సాగర్ రెడ్డి, మల్లెల శ్రీకాంత్, ముదికొండ శ్రీకాంత్ , కర్రె అజయ్, ఆలేటి అనిల్, దూడల రాజేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## లయన్ మనోజ్ దంపతులను సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి..

**ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాత సూర్య:** 320 హెచ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా లయన్ మనోజ్ కుమార్ సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు. లయన్స్ క్లబ్ 320 హెచ్ డిస్టిక్ గవర్నర్ గా లయన్ మనోజ్ ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసిన యాదగిరిగుట్ట ఆలేరు నియోజక వర్గం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి లయన్ మనోజ్ దంపతులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న లయన్ మనోజ్ 320 హెచ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ఎన్నిక కావడం అభినందనీయమని పదవికి వన్నెతెచ్చే విధంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, వారు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## నూతన కురుమ సంఘం అధ్యక్షుడిగా చిన్నం యాదగిరి

**ఆలేరు, ఏప్రిల్ 12 ప్రభాత సూర్య :** ఆలేరు కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించగా, అధ్యక్షుడిగా చిన్నం యాదగిరి ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, మాజీ కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలంపై విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆలేరు కురుమ సంఘం తరపున నూతనంగా ఎన్నికైన చిన్నం యాదగిరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా జూకంటి ఐలయ్య, పేరపు సిద్దులు, ప్రధాన కార్యదర్శిగా మైల వెంకటేష్; కోశాధికారిగా కొన్నె మల్లేష్; సహాయ కార్యదర్శులుగా ఇక్కిరి శ్రీనివాస్, జూకంటి వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా పత్తి వెంకటేష్, జల్లి నర్సింహులు, మల్లెల శ్రీకాంత్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్, కురుమ సంఘం నాయకులు చిమ్మి అబ్బసాయిలు, బల్దే రాములు, మంగ నర్సింహులు, బుడిగే సిద్దులు, ఎగ్గిడి యాదగిరి, జెట్టా సిద్దులు, ఎగ్గిడి బాలరాజు , అలాగే సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ...





**ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం, గోలనుకొండ, కొల్లూరు, మందనపల్లి,గ్రామాల్లో అదేవిధంగా ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగులు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని చెప్పారు. కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి ) ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, తూకం యంత్రాలు, గన్నీ సంచులు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా, తేమ శాతం సరైన స్థాయిలో ఉంచి తీసుకురావాలని సూచించారు.ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ , మండల అధ్యక్షుడు కొండరాజు వేంకటేశ్వర రాజు , గొలనకొండ గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి, మందనపల్లి గ్రామ సర్పంచ్ తిరిమర్తి రేణుక నరసయ్య, కొల్లూరు గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, శారజిపేట గ్రామ సర్పంచ్ కంతి మధు, కౌన్సిలర్ వానరాసి కౌన్సిలర్స్ మరియమ్మ మార్కు, పస్తం ఆంజనేయులు. ఏఈఓ శ్రీనివాస్, పిఎసిఎస్ కార్యదర్శి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దూసరి మురళి, ముదికొండ శ్రీకాంత్ , దూడల రాజశేఖర్ గౌడ్, ఆలేటి అనిల్, మహమ్మద్ గౌస్, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో కెఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర ర్యాంకులు



మిర్యాలగూడ ఏప్రిల్ 12:-( ప్రభాత సూర్య): ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాలలో మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులతో మరోసారి సత్తా చాటి ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో డి.దీప్తి 994/1000, కె.మహతి 991/1000, బి.ప్రవీణ్ 989/1000, రెండో సంవత్సరం బైపిసిలో కే.మేఘన 992/1000, ఎన్. సిరి 985/1000, ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో బి.సిరి 438/440, అయాన్ 436/440, డి.భార్గవి 432/440, జె.చందన 431/440, బి.సాయినాగేంద్ర 429/440, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో టి.హన్సిక రెడ్డి 466/470, జి శ్రావణి 466/470, ఎన్ఎన్.జాన్వి 466/470, కె.హిమవర్షిని 464/470, ఆర్.శివమణి 461/470, అష్రాఫ్ అలీ 461/470 జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారు. ఫలితాలు ఏవైనా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులతో కళాశాల పేరును ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే కాక రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపుతూ మిర్యాలగూడకు విద్యార్థులు వన్నె తెచ్చారు. ర్యాంకర్లను కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్లు టి. నరేందర్రెడ్డి, పిఎల్ఎన్.రెడ్డి, టి.హనుమంత రెడ్డిలు విద్యార్థులను అభినందించారు.

# దళారులను ఆశ్రయించవద్దు...

**ప్రభుత్వం నిర్దేశించిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని విక్రయించండి.. ఎమ్మెల్యే బీర్ల..**





ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాత సూర్య: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలని, దళారులను ఆశ్రయించవద్దని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం రోజున ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయడమే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలతో కేంద్రాలకు తీసుకోవచ్చి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు పొందాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం మద్దతు ధరను పొందాలని అన్నారు. రైతుల సంక్షేమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి సమీపంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శంగా లేకుండా రైతులు నేరుగా కేంద్రాలకు దాన్యం తీసుకోవచ్చు విక్రయించాలని తెలిపారు. తేమ, శాతం, నాణ్యత ప్రమాణాలపై రైతులు జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాసిల్దార్ వి. ఆంజనేయులు, మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, మండల అధ్యక్షుడు కొండరాజు వేంకటేశ్వర రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, శారజిపేట గ్రామ సర్పంచ్ కంతి మధు, కౌన్సిలర్లు వానరాసి మరియమ్మ మార్కు, పస్తం ఆంజనేయులు, నాయకులు దూసరి మురళి, ముదికొండ శ్రీకాంత్, దూడల రాజశేఖర్ గౌడ్, ఆలేటి అనిల్, మహమ్మద్ గౌస్, కర్రె అజయ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం నారాయణ జూనియర్ కళాశాల ప్రభంజనం

**రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు కైవసం**

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ నారాయణ జూనియర్ కళాశాల అద్భుత విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానాన్ని (స్టేట్ ఫస్ట్ ర్యాంక్) కైవసం చేసుకొని జిల్లా కీర్తి పతాకాన్ని రాష్ట్రవ్యాప్తంగా రెపరెపలాడించింది.

**విజయ విశేషాలు**

తాజాగా విడుదలైన ఫలితాల్లో నారాయణ విద్యార్థులు తమ మేధోశక్తితో ప్రతిభను చాటారు.

**జూనియర్ ఎంపీసీ**

1.కె. సాయి గౌతమ్ (469/470) - 2643109430
2.ఎ. శ్రీ హర్షిత్ భరద్వాజ్ (468/470) - 2643106113
3.జాషిన్ సెలెనాడానికా (468/470) - 2643105930
4.వి. భువన శ్రీ (468/470) - 2643104420
5.ఎస్. లహరి (468/470) - 2643101733
6.ఎన్. లక్ష్మి శ్రీజ (468/470) - 2643108351
7.బి. లోహిత్ (467/470) - 2643101421
8.టి. గౌతమి (467/470)
9. సిహెచ్. రితిక (467/470)
10. ఐ. జోషిక (467/470) - 2643109401
11.ఎన్. దీప్తి (467/470) - 2643108012
12.కె. జుంటి హనీ (467/470) -- 2643101992

**జూనియర్ బై పీసీ**

1. పి. సాధన (436/440) - 2643101034
2. బి. ఊర్విష (435/440) - 2643111243
3. బి. హారిక (434/440)-
26 43104058
4.కె. రుతిక హాసిని (433/440) - 2643110455

సీనియర్ ఎంపీసీ

1. పాటి వర్షిత్ (994/1000) - 2643201240

అత్యుత్తమ మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం ద్వారా కళాశాల తన విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించుకుంది.

కళాశాల డీన్ లక్ష్మయ్య చౌదరి ప్రిన్సిపాల్స్ నాగేశ్వరావు రాంబ్రహ్మాచారి పవన్ అధ్యాపక బృందం మాట్లాడుతూ మా విద్యార్థులు సాధించిన ఈ అసాధారణ విజయం మాకెంతో గర్వకారణం. క్రమశిక్షణతో కూడిన అభ్యాసం నిరంతర పర్యవేక్షణ మా అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం అందించిన నాణ్యమైన బోధన వల్లే ఈ ఘనత సాధ్యమైంది. విద్యార్థుల కఠిన శ్రమకు తల్లిదండ్రుల సహకారం తోడవ్వడం అభినందనీయం.కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా రాబోయే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో (జేఈఈ నీట్) కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని యాజమాన్యం స్పష్టం చేసింది.ఈ అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను తోడ్పాటు అందించిన అధ్యాపక సిబ్బందిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసింది.

## ఇంటర్ ఫలితాల్లో రెజొనెన్స్ విజయభేరి



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ప్రభుత్వం నిన్న విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు నిలిచారని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్వి నాగేంద్రకుమార్ కె శ్రీధర్ రావు నిన్న మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం బోధనానుభవం కలిగిన మేనేజ్మెంట్ ఈ విజయానికి కారణమని తెలియజేసారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందాన్ని ఈ సంధర్భంగా అభినందించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం యంపిసి విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు జె సాహితి 467/470, షేక్ మదార్ సాహెబ్ 467/470 షేక్ సుజాహత్ ఆయేషా 467/470, వి తేజశ్రీ 467/470 షేక్.జవేదానజీరా బేగం 466/470, ?. 0 466/470, 2.2 466/470 3. 466/470, 20.5 2 466/470, సిహెచ్ గణేష్ 466/470 అరూబా జైనాబ్ 466/470, 460కి పైగా 98 మంది విద్యార్థులు. 400 పైగామార్కులు సాధించిన విద్యార్థులు 419 మంది పైగా ఉండటం విశేషం.ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో షేక్ ఉమ్మెసాల్మ 437/440 వి.జోషిక 437/440,ఇంటర్ ద్వితీయ సంవత్సరం యంపిసి విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు ఎం.మన్విత 994/1000, 992/1000, 992/1000 990/1000 990/1000,ఎ.వర్షిణి 990/1000, వీరితో పాటు 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 196 మంది పైగా ఉండటం విశేషం.ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు షేక్. తరున్నం 55 989/1000,3. 4 988/1000, 977/1000 977/1000 972/1000, మరియు 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 29 మంది.ఇంతటి మంచి ఫలితాలు సాధించడానికి చక్కటి ప్రణాళికాబద్ధమైన బోధన వలన మాత్రమే ఇది సాధ్యమైనదని జాతీయ మరియు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో సైతం అద్భుతమైన ఫలితాలని సాధిస్తూ ఒక విలక్షణమైన విద్యాక్షేత్రంగా వెలుగొందుతూ తన ప్రతిభను చాటుకుంటుందని రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్వి నాగేంద్రకుమార్ కె.శ్రీధర్రావులు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్వి నాగేంద్రకుమార్ కె శ్రీధర్ రావు ప్రిన్సిపాల్స్ వి సతీష్ భాస్కర్ రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

## చిట్యాల బిడ్డ అద్భుత ప్రతిభ..హయత్ నగర్ క్షేత్ర కాలేజీలో విద్యాకుసుమం

**అక్షరాల్లో మెరిసిన బృంద ఇంటర్లో 470కి 468 మార్కులు**



**చిట్యాల, ఏప్రిల్ 12(ప్రభాత సూర్య):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో నల్లగొండ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన విద్యార్థిని మహేశ్వరం బృంద సత్తా చాటింది. హయత్ నగర్లోని క్షేత్ర జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బృంద, వెల్లడైన ఫలితాల్లో అత్యున్నత మార్కులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.చిట్యాల గ్రామ వాస్తవ్యులైన మహేశ్వరం పాండు కుమార్తె బృంద మొదటి నుంచి చదువులో ప్రతిభ కనబరుస్తోంది. తాజాగా విడుదలైన ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఆమె మొత్తం 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించింది. కేవలం రెండు మార్కుల దూరంలో వందకు వంద శాతం మార్కులను సాదించుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తు క్రమశిక్షణతో కూడిన చదువు, కళాశాల అధ్యాపకుల బోధన వల్లే బృంద ఈ ఘనత సాధించిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. బృంద సాధించిన ఈ విజయం పట్ల చిట్యాల గ్రామ ప్రజలు, బంధుమిత్రులు అభినందనలు తెలుపుతున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు : దబ్బటి శేఖర్



**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 12(ప్రభాత సూర్య ):** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటన లో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో యాదాద్రి భువనగిరి విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఈ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయిన వారు మానసికంగా కుంగిపోయి అనారోగ్య పాలు కాకుండా మళ్లీ సప్లమెంటరీ పరీక్షలు ఉంటాయి కావున ఆ పరీక్షల్లో బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలని జిల్లా ప్రజలందరికీ పత్రిక ప్రకటనలో తెలియజేస్తున్నాను

## ఇంటర్ ఫలితాలలో శ్రీ వేదాంతా విద్యార్థుల ప్రభంజనం



**నల్గొండ ప్రభాత సూర్య:** ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలతో నల్గొండ పట్టణంలోని శ్రీ వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావ్, విద్యార్థులను, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.మంచి ఫలితాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ ఎం . దివ్య , 993/1000. బి . మీనాక్షి 981/1000,ఇంటర్ బైపిసి ఎం . రేణుక 980/1000. టీ .వైష్ణవి 977/10000, ఇంటర్ ఫస్టు ఇయర్ పి.కృంటకీ స్నీ 465/470 7. శివాన464/440 పి ప్రణిత 461/470. ఇంటర్ సెకండియర్ నవ్య 430/440, డి నిరూపమా 427/440 అద్భుత ఫలితాలు సాధించిన , విదార్థులను. కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ ఆట శ్రీనివాసరావు మరియు అధ్యాపక బృందం రఘు కళ, సైదులు ,కస్తినా,డిబాబు కవి, పాల్గొన్నారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి కృషిచేసిన అద్యాపక బృందానికి విదార్థులకు, సహకరించిన తల్లి తండ్రులకు యాజమాణ్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్-మాతేశ్వరి**





**సంస్థాన్ నారాయణపూరశీ,ఏప్రిల్ 12(ప్రభాత సూర్య):** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ సంవత్సరంలో 79 శాతం,ద్వితీయ సంవత్సరంలో 84 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో యం డి. అసద్ 977 మార్కులు సాధించి యం పి సి గ్రూపులో టాపర్ గా నిలిచాడు. యం.దీక్షిత 972 మార్కులు సాధించి బై పి సి గ్రూపులో టాపర్ గా నిలిచింది.మొదటి సంవత్సరం లో బి.అంజలి 467 మార్కులు సాధించి యం పి సి గ్రూపులో టాపర్ గా నిలిచింది. జి.రక్షిత 431 మార్కులతో బై పి సి గ్రూపులో అత్యధిక మార్కులు సాధించింది. మొదటి సంవత్సరం 117 మంది పరీక్షలు రాయగా 92 మంది ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరంలో 113 మంది పరీక్షలు రాసి 95 మంది ఉత్తీర్ణత సాధించారు. కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి,ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

## మంగల్ హాట్ పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

హైదరాబాద్: గోల్కొండ జోన్ లోని మంగళ్ హాట్ లో పోలీపులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. 200మంది పోలీసులతో ఉదయం 5గంటలనుండి నిర్వహించిన కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ జరిగింది. డ్రగ్స్ ,గంజాయి ,మరక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ మంగలహాట్ లోని అప్పర్ ధూల్ పేట్, టక్కర్ వాడి, లాల్ భవన్, జింగుర్ బస్తి తదితర ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహించారు.ఈ ఆపరేషన్ లో పది బోమెస్టిక్ సిలిండర్లు, కమార్షియల్ సిలిండర్లు 7, చిన్న సిలిండర్లు 79, బెల్టు షాపులలో 41లిటర్స్ బీర్లు,విస్కీ 8లీటర్లు,3ఆటలో 15, చిన్న సిలిండర్లు, ఎలాంటి ధ్రువీకరణ పత్రాల, నెంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనాలు 28 సీజ్ చేసారు.

# సామినేని హిమవంతరావు నిబద్ధత నిజాయితీ కలిగిన ఆదర్శ మూర్తి

**సామినేని ఆశయాలను ఆలోచనలు ముందుకు తీసుకెళదాం.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** నిబద్ధత నిజాయితీ కలిగిన ఆదర్శ మూర్తి సామినేని హిమంతరావు అని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిన్న పిఆర్టియు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిఆర్టియు సంఘ వ్యవస్థాపకులు సామినేని హిమంతరావు విగ్రహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షులు కట్టా శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ సామినేని హిమవంత రావుతో గత నాలుగు దశాబ్దాల కాలంలో వారితో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. సామినేని నిబద్ధత నిజాయితీకి నిలువుటద్దమని ఈనాటి తరం వారి నుంచి ఎంతో నేర్చుకోవాల్సింది ఉందని పేర్కొన్నారు. నల్గొండ- ఖమ్మం - వరంగల్ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు సంఘాన్ని స్థాపించి రాష్ట్రం లోని ఉపాధ్యాయ సంక్షేమానికి విద్యారంగ అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని శాసనమండలిలో తొలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పనిచేసి ఉపాధ్యాయులకు ఎన్నో రాయితీలు ప్రయోజనాలు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. వారి జీవితం మనందరికీ ఆదర్శమని సంఘ స్థాపన నుండి పిఆర్టియు ఎదుగుదలకు అభివృద్ధికి ఎంతో కృషి చేసారని వారి కృషి ఫలితంగానే క్రమశిక్షణ విలువలతో కూడిన పెద్ద ఉపాధ్యాయ సంఘం గా పిఆర్టియు ఎదిగిందని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులు గర్వంగా తలెత్తుకొని తిరిగేలా చేసిన గొప్ప నాయకుడు సామినేని హిమవంతరావు పిఆర్టియు



ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నడిబొడ్డున ఇంత పెద్ద సంఘ కార్యాలయాన్ని నిర్మించుకున్న పిఆర్టియు ఖమ్మం జిల్లా కుటుంబ సభ్యులందరికీ రాష్ట్ర శాఖ పక్షాన పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నామని సంఘ కార్యాలయానికి పెద్ద ఎత్తున విరాళాలు అందజేసిన సామినేని హిమవంతరావు కుమారులు రమేష్ కి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్ ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు నగర మేయర్ నీరజ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ హిమవంత రావు సమకాలీకులు ఉపాధ్యాయ మాస పత్రిక మాజీ ఎడిటర్ కొల్లు మధు సూదన్ రావు కాంగ్రెస్ నాయకులు దుర్గా ప్రసాద హిమవంతరావు కుమారుదు సామినేని రమేష్ పిఆర్టియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రంగారావు మాజీ జిల్లా అధ్యక్షులు పిఆర్పిఏ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నర్సయ్య పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు ఏఐఎఫ్టీవో ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాదరావు మహబూబాబాద్ నల్గొండ సూర్యాపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు హిమవంత రావు కుటుంబ సభ్యులు బందు మిత్రులు పాల్గొన్నారు.



## శేఖర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుంది

**ప్రభుత్వం నుండి రెండు లక్షల ఆర్థిక సహాయం అందిస్తాం**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండి, ఏప్రిల్ 12(ప్రభాత సూర్య):** చొప్పదండి సీనియర్ పాత్రికేయులు సంబోజి శేఖర్ మృతి చెందడం చాలా బాధాకరం, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం శేఖర్ సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శేఖర్ కుటుంబాన్ని దగ్గరికి తీసుకొని కాంగ్రెస్ పార్టీ మీ వెన్నంటే ఉంటుందంటూ భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున మా ప్రజాప్రతినిధులు, నాయకులంతా కలిసి వారిని ఆదుకోవడానికి ఆర్థికంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా చేయూతనందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శేఖర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితబిశ్రీనివాస్, వాయిస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస బిగంగయ్య కౌన్సిలర్లు కొట్టే అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూషబిశ్యాంసుందర్, ఓలు గోత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరిబితిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ కళాశాల హాస్టల్ విద్యార్థుల ప్రతిభ



**చౌటుప్పల్, ఏప్రిల్ 12, ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 12వ తేదీ ఆదివారం ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తూ ఆదర్శ పాఠశాల, కళాశాలకు అనుబంధముగా ఉన్న బాలికల వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీలు ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరంలో ప్రతి సంవత్సరం లాగనే ఈ విద్యా సంవత్సరం కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు హాస్టల్ వార్డెన్ డి. మల్లిక తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎన్ స్పందన 458,ఏ సంజన 450, కే సాత్విక 415 మార్కులు . బైపీసీ విభాగంలో ఎన్ అఖిల 424, ఎన్ చందన 422, కే శ్రీజ 417, ఈ మానస 415 మార్కులు. సీఈసీ భాగంలో సిహెచ్ ప్రణవి 441 మార్కులు, ఎం ఈ సి విభాగంలో ఏ కీర్తన 408 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎంపీసీ విభాగంలో జే అనురాధ 937, వి మాధురి 906 మార్కులు. బైపీసీ విభాగంలో కే హర్షిత 964, కె హిమబిందు 962, ఓ మనస్విని 956, కే దీపిక 956, పి అశ్విని 955, కే హరిక 903 మార్కులు. సీఈసీ విభాగంలో ఏ రోహిణి 785, ఏ రవళి 756 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. 80% ఉత్తమ ఫలితాలు సాధించిన హాస్టల్ విద్యార్థులందరికీ హాస్టల్ వార్డెన్ డి.మల్లిక అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## బట్రాజ్ సంఘం జిల్లా అధ్యక్షునిగా దేవరాజు సంపత్ రాజు ఎన్నిక

**తుర్కపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా బట్రాజు సంఘం జిల్లా అధ్యక్షునిగా రెండవసారి తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన దేవరాజు సంపత్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశీలకులు దేవరాజు సత్యకర్ రాజు భాస్కరుని జగన్నాథ రాజుల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా భాస్కరుని ఉదయ్రాజు జిల్లా మహిళ అధ్యక్షురాలుగా బిరుదు రాజు శైలజ, ప్రధాన కార్యదర్శిగా ప్రతి కంఠం పావని కోటేశ్వరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బట్రాజుల సంఘ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు



## ఆధార్ కార్డులు అడవి పాల

**తపాల సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువెత్తూ నిదర్శనం**



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఏప్రిల్12:** తపాల సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువెత్తూ నిదర్శనం ప్రజలకు జాగ్రత్తగా చేరవేయాల్సిన విలువైన పత్రాలు చివరకు రోడ్డు పాలయ్యాయి. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం అటవి ప్రాంతంలోని ఓ గుడి సమీపంలో కుప్పలు తెప్పలుగా పడి ఉన్న ఆదార్ కార్డులు,డ్రైవింగ్ లైసెన్సులు స్థానికులను విస్తుబోయెలా చేశాయి. ఆదార్ కార్డులు డ్రైవింగ్ లైసెన్స్ లు,ఇన్సూరెన్స్ పాలసీ కాపీలు, బాండ్ పేపర్లవంటివి పోస్టల్ డిపార్టుమెంటు ద్వారా లబ్ధిదారులకు అందాల్సి ఉండగా ఆ పత్రాలను అందజేయాల్సిన పోస్టల్ సిబ్బంది వాటిని అటవీ ప్రాంతాల్లో పారవేయడం స్తానిక ప్రజలను విస్మయానికి గురిచేసింది. తమ కార్డుల కోసం ఎదురు చూస్తున్న సామాన్య ప్రజలు ,అవి ఇలా అడవిలో దర్శనమివ్వడాన్ని చూసి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు స్పందించి విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై తగు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## చిన్నారులని ఆశీర్వదించిన తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీను

**ఖమ్మం (ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలో బండారి వీరభద్రం-ఇందు ల కుమార్తె నిహారిక ఓణీల వేడుకలో తెలంగాణ ఉద్యమకారులు దాసరి శ్రీను పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను మాట్లాడుతూ నిహారిక భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దాసరి శ్రీను చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ డాక్టర్ బండారి వీరబాబు నామవరపు నాగేశ్వరరావు (డైరెక్టర్ మైన్స్ అండ్ లేబర్ ఎంప్లాయిమెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) జిల్లా శంకర్ ఎలక్ట్రికల్ (ఏఈ) అడపాల అశోక్ (కానిస్టేబుల్)నామవరపు కోటేశ్వరరావు వెంకయ్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.







## గోవిందరాజు పల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం.

**గ్రామ సర్పంచి రాజు, ఉప సర్పంచ్ కృష్ణ గౌడ్**

**ప్రభాత సూర్య నర్సాపూర్ ఏప్రిల్12:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గోవిందరాజు పల్లి గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ మహిళా సంఘం మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం సంయుక్తంగా ముందడుగు వేసింది. గ్రామాన్ని పర్యావరణహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు, గ్రామ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ప్లాస్టిక్ వల్ల కలిగే హాని గురించి వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు,పర్యావరణం కాలుష్యం అవుతుందని భవిష్యత్ తరాలకు ప్రమాదకరమని తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు మాట్లాడుతూ గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజలు సహకరిస్తే గోవిందరాజు పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని అన్నారు. ఉప సర్పంచ్ కృష్ణ గౌడ్ కూడా గ్రామ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేసి బదులుగా పర్యావరణహిత ప్రత్యామ్నాయలను ఉపయోగించాలని కోరారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి మంచి స్పందన తెలుపుతూ ప్లాస్టిక్ ఉపయోగించడం తగ్గించేందుకు ముందుకు రావడం విశేషం ఈ కార్యక్రమం విజయవంతం అయితే గోవిందరాజు పల్లి గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు.